మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
సోమవారం । 19 । అక్టోబర్ । 2026 పేజీలు: 13



## సిద్దిపేట కోమటి చెరువులో మత్తడి దూకుతున్న
# గోదావరి జలాలు



రాష్ట్రంలో నీటి కొరత ఉన్నా..
సిద్దిపేటలో నిండుకుండలా
కోమటి చెరువు

కాళేశ్వరం నిర్మాణంతోనే
సిద్దిపేటకు స్వచ్ఛమైన గోదావరి
జలాలు... మాజీ మంత్రి,
ఎమ్మెల్యే హరీష్ రావు

2





మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 18: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నీటి కొరత నెలకొన్నప్పటికీ, సిద్దిపేట కోమటి చెరువు గోదావరి జలాలతో నిండుకుండలా కళకళలాడుతూ మత్తడి దూకుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆదివారం ఆయన కుటుంబ సమేతంగా సిద్దిపేట కోమటి చెరువు మినీ ట్యాంక్బండ్ ప్రాంతాన్ని సందర్శించి, మహిళలు, ప్రజలను ఆత్మీయంగా పలకరించారు.

## సంగారెడ్డిలో జగ్గారెడ్డి, నిర్మల ఆధ్వర్యంలో
# ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఆరు వేదికలపై
ఆటపాటలు.

విద్యుద్దీపాలతో
కాంతులీనిన కింది
బజార్ చెరువు కట్ట

అలరించిన కళాకారుల
ఆటపాటలు, ప్రత్యేక
ఆకర్షణ గా నిలిచిన
ఫోక్ సింగర్ కనకవ్వ
పాటలు.

బతుకమ్మ ఆడి సందడి
చేసిన జయా రెడ్డి ,
నిర్మలా జగ్గారెడ్డి,
కుటుంబ సభ్యులు.



2

## హుస్నాబాద్
## ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద
# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన
మంత్రి పొన్నం ప్రభాకర్

సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు
పాడిపంటలతో సుభిక్షంగా
ఉండాలని గౌరమ్మను ప్రార్థించాలి...
మంత్రి పొన్నం ప్రభాకర్

2



మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 18 : హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మహిళలు, ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడి పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు.



## ఎమ్మెల్యే గూడెం ఆధ్వర్యంలో
# పటాన్‌చెరులో ఘనంగా పూల పండుగ



- సద్దుల బతుకమ్మ వేడుకలకు వేలాదిగా తరలివచ్చిన మహిళలు
- జానపద గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో మార్మోగిన సాకి చెరువు కట్ట
- ప్రత్యేక ఆకర్షణగా రచ్చ రవి బృందం ప్రదర్శనలు
- విజేతలకు రూ.50 వేల నగదు బహుమతులు, పట్టు చీరల ప్రదానం

3

# సిద్దిపేట కోమటి చెరువులో మత్తడి దూకుతున్న గోదావరి జలాలు

**రాష్ట్రంలో నీటి కొరత ఉన్నా.. సిద్దిపేటలో నిండుకుండలా కోమటి చెరువు**

**కాళేశ్వరం నిర్మాణంతోనే సిద్దిపేటకు స్వచ్ఛమైన గోదావరి జలాలు... మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**





మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 18: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నీటి కొరత నెలకొన్నప్పటికీ, సిద్దిపేట కోమటి చెరువు గోదావరి జలాలతో నిండుకుండలా కళకళలాడుతూ మత్తడి దూకుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆదివారం ఆయన కుటుంబ సమేతంగా సిద్దిపేట కోమటి చెరువు మినీ ట్యాంక్బండ్ ప్రాంతాన్ని సందర్శించి, మహిళలు, ప్రజలను ఆత్మీయంగా పలకరించారు.

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతోనే సిద్దిపేటకు స్వచ్ఛమైన గోదావరి జలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఒకప్పుడు మురుగు నీటితో ఉన్న కోమటి చెరువు నేడు గోదావరి జలాలతో నిండుగా కళకళలాడుతోందని తెలిపారు. చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో ప్రజలు ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్నారని అన్నారు.

**బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక**

బతుకమ్మ పండుగ తెలంగాణకే ప్రత్యేకమని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బిడ్డలు తమ సంస్క ృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెబుతూ బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

పూలను పూజిస్తూ ప్రకృతిని ప్రేమించడం తెలంగాణ ప్రజల గొప్ప సంస్క ృతికి నిదర్శనమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రకృతిని కాపాడుకోవడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో తగ్గించి పర్యావరణ హితమైన పద్ధతులను పాటించాలని సూచించారు.

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్క ృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కోమటి చెరువు పరిసరాల్లో మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని హరీష్ రావు అన్నారు.

---

# హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని గౌరమ్మను ప్రార్థించాలి... మంత్రి పొన్నం ప్రభాకర్**




మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 18 : హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మహిళలు, ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడి పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, రంగురంగుల పూలతో ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు.



₹రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాలి₹

బతుకమ్మ పండుగ సందర్భంగా గౌరమ్మను పూజిస్తూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని మంత్రి మహిళలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకోవాలని కోరారు.



ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో వ్యవసాయానికి అవసరమైనంత సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సంతోషంగా జీవించాలని గౌరమ్మను ప్రార్థించాలని సూచించారు.

మహిళలు బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ తమ కుటుంబ సభ్యుల క్షేమాన్ని కోరుకోవడంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాగుండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాలని మంత్రి అన్నారు. మహిళలు, ఆడపడుచులు ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు, మహిళలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

---

# సంగారెడ్డిలో జగ్గారెడ్డి, నిర్మల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఆరు వేదికలపై ఆటపాటలు.**

**విద్యుద్దీపాలతో కాంతులీనిన కింది బజార్ చెరువు కట్ట**

**అలరించిన కళాకారుల ఆటపాటలు, ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిన ఫోక్ సింగర్ కనకవ్వ పాటలు.**

**బతుకమ్మ ఆడి సందడి చేసిన జయా రెడ్డి , నిర్మలా జగ్గారెడ్డి, కుటుంబ సభ్యులు.**

**ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిన ఎనిమిది టన్నుల పూలతో 32 అడుగుల మహా బతుకమ్మ.**





సంగారెడ్డి అక్టోబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి : రంగురంగుల పూల సోయగాలు.. బతుకమ్మ పాటలు.. మహిళల ఆటపాటల కోలాహలం నడుమ సంగారెడ్డి పట్టణంలోని కింది బజార్ పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూలతో పేర్చిన బతుకమ్మలు, సాంస్క ృతిక కార్యక్రమాలు, విద్యుద్దీపాల అలంకరణలతో చెరువు కట్ట పండుగ శోభను సంతరించుకుంది. ఎనిమిది టన్నుల పూలతో రూపొందించిన 32 అడుగుల మహా బతుకమ్మ వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. 16 టన్నుల ఉక్కుతో నిర్మాణాన్ని సిద్ధం చేసి, వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. భారీ బతుకమ్మను చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు చెరువు కట్ట పొడవునా ఆరు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేశారు. ఆయా వేదికల వద్ద కళాకారుల ఆటపాటలు, జానపద గీతాలు అలరించాయి. ప్రత్యేక ట్రస్ లైటింగ్తో వేదికలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. భారీ తెరలు, ఫ్లడ్లైట్ టవర్లు, విద్యుద్దీపాల వెలుగులతో చెరువు కట్ట పరిసరాలు కాంతులీనాయి. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని గత పది రోజులుగా పట్టణంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాల అలంకరణలు పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

సాయంత్రం ఐదు గంటల నుంచే చెరువు కట్ట వద్దకు చేరుకున్న జగ్గారెడ్డి వేడుకల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. అనంతరం సంబురాల్లో పాల్గొని మహిళల్లో ఉత్సాహాన్ని నింపారు. నిర్మల జగ్గారెడ్డి తన కుమార్తె జయారెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలకు హాజరయ్యారు. మహిళలతో కలిసి నిర్మల జగ్గారెడ్డి, జయారెడ్డి బతుకమ్మ ఆడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలను ప్రతిబింబించిన ఈ వేడుకల్లో పూల బతుకమ్మలు, మహిళల ఆటపాటలు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, కూన సంతోష్,కిరణ్గౌడ్, మహేష్ ముదిరాజ్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సిద్ధిపేటలో ఫ్లెక్సీల విచ్చలవిడితనం.. పట్టించుకునేదెవరు బై..?





**ఓ వైపు స్వచ్ఛ పట్టణం అంటూ ప్రచారం.. మరోవైపు రోడ్లు, కూడళ్లు, బస్టాండ్ పరిసరాల్లో ఫ్లెక్సీల హంగామా!**

**రోడ్డు మలుపుల్లో ఫ్లెక్సీలు.. ప్రమాదాలకు ఆహ్వానమా?**

**అనుమతులు ఉన్నాయా? నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలేవి?**

**ప్రచార ఆర్భాటం సరే.. ప్రజల భద్రతపై దృష్టి ఎక్కడ?**

మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 18: సిద్దిపేట పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు, రోడ్డు మలుపులు, బస్టాండ్ పరిసరాల్లో ఫ్లెక్సీలు దర్శనమిస్తుండటంతో స్వచ్ఛ సిద్ధిపేట లక్ష్యం ఆచరణలో కనిపించేదెప్పుడు? వీటిని నియంత్రించాల్సిన బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

స్వచ్ఛ సిద్ధిపేట నినాదం ఫ్లెక్సీలపై కనిపిస్తే సరిపోదు.. పట్టణ పరిశుభ్రతలోనూ, ప్రజల భద్రతలోనూ ప్రతిబింబించాలి. ప్రచారానికి పెట్టే శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంపైనా చూపాలి. ఫ్లెక్సీలతో హడావుడి సృష్టించడం కాదు.. ప్రజలకు భద్రత, సౌకర్యాలు కల్పించడమే నిజమైన అభివృద్ధి. మరి, స్వచ్ఛ సిద్ధిపేటలో ఫ్లెక్సీల విచ్చలవిడితనానికి అడ్డుకట్ట వేసేదెవరు బై..?

ఒకవైపు పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు అధికారులు స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, మరోవైపు బహిరంగ ప్రదేశాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. రోడ్ల వెంట, విద్యుత్ స్తంభాల వద్ద, ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పట్టణ సౌందర్యానికి విఘాతం కలగడమే కాకుండా, కొన్ని ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## రోడ్డు మలుపుల్లో ఫ్లెక్సీలు.. ప్రమాదాలకు ఆహ్వానమా?

పట్టణంలోని రద్దీ ప్రాంతాలు, రహదారి మలుపులు, ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు వాహనదారుల దృష్టికి ఆటంకం కలిగిస్తే ప్రమాదాల ముప్పు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా వాహనాలు మలుపులు తిరిగే ప్రాంతాల్లో దృశ్యమానతకు అడ్డంకులు ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మహిళకు గాయాలైన ఘటనకు సంబంధించిన వీడియో ప్రచారంలో ఉండటంతో ఈ అంశంపై మరింత చర్చ జరుగుతోంది. అయితే ఆ ఘటనకు ఫ్లెక్సీలే కారణమా? అన్నది సంబంధిత అధికారులు విచారించి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.

ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వాటిని నియంత్రించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం ముఖ్యమని పట్టణవాసులు సూచిస్తున్నారు.

## స్వచ్ఛత నినాదాలు సరే.. ఆచరణ ఎక్కడ?

సిద్దిపేటను స్వచ్ఛమైన పట్టణంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యం మంచిదే. అయితే స్వచ్ఛత అనేది ప్రచార కార్యక్రమాలకే పరిమితం కాకుండా పట్టణంలోని ప్రతి వీధి, ప్రతి కూడలిలో కనిపించాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను నియంత్రించడం, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఫ్లెక్సీల ఏర్పాటుపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు వెలుస్తున్న నేపథ్యంలో వాటి ఏర్పాటుకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనలను అధికారులు స్పష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. స్వచ్ఛతపై అవగాహన కల్పించే సంస్థలే బహిరంగ ప్రదేశాల్లో ఫ్లెక్సీల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయన్న భావన ప్రజల్లో కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

## అనుమతులు ఎవరిస్తున్నారు.. పర్యవేక్షణ ఏది?

రోడ్ల వెంట, ప్రధాన కూడళ్లలో, బస్టాండ్ పరిసరాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు అవసరమా? అవసరమైతే వాటిని ఎవరు జారీ చేస్తున్నారు? అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తించి తొలగించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? నిబంధనల అమలును పర్యవేక్షించాల్సిన బాధ్యత ఏ శాఖకు ఉంది? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఉంది.

ఫ్లెక్సీల ఏర్పాటుకు సంబంధించి అనుమతులు, నిబంధనలు, ప్రజల భద్రత అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. అలాగే అనుమతులు లేని ఫ్లెక్సీలను తొలగించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## ఫ్లెక్సీల ప్రచార పోటీ.. ప్రజా సమస్యల పరిష్కారం ఎప్పుడూ?

పట్టణంలో రహదారుల సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు, పారిశుధ్యం వంటి అంశాలపై ప్రజలు పరిష్కారాలను ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో వివిధ సందర్భాల్లో ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు, బ్యానర్ల విషయంలో కనిపిస్తున్న పోటీపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రచారానికి చూపుతున్న ఉత్సాహం ప్రజా సమస్యల పరిష్కారంలోనూ కనిపించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ప్రజలకు కావాల్సింది రోడ్ల వెంట ఫ్లెక్సీల హంగామా కాదు.. సురక్షితమైన ప్రయాణం, పరిశుభ్రమైన పరిసరాలు, మెరుగైన రహదారులు, ఇబ్బందులు లేని రాకపోకలు. నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఈ అంశాన్ని గుర్తించి పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రచార ఆర్భాటం కాదు.. ప్రజల భద్రతే ముఖ్యం!

సిద్దిపేటను స్వచ్ఛమైన, సురక్షితమైన పట్టణంగా తీర్చిదిద్దాలంటే నినాదాలతో పాటు వాటిని ఆచరణలో పెట్టడం కూడా అంతే ముఖ్యం. రోడ్డు మలుపులు, ప్రధాన కూడళ్లు, బస్టాండ్ పరిసరాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఫ్లెక్సీల ఏర్పాటుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

ప్రజల భద్రతకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలకు అనుగుణంగా ఫ్లెక్సీల ఏర్పాటును నియంత్రించాలి.

# ఎమ్మెల్యే గూడెం ఆధ్వర్యంలో పటాన్‌చెరులో ఘనంగా పూల పండుగ





**- సద్దుల బతుకమ్మ వేడుకలకు వేలాదిగా తరలివచ్చిన మహిళలు**

**- జానపద గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో మార్మోగిన సాకి చెరువు కట్ట**

**- ప్రత్యేక ఆకర్షణగా రచ్చ రవి బృందం ప్రదర్శనలు**

**- విజేతలకు రూ.50 వేల నగదు బహుమతులు, పట్టు చీరల ప్రదానం**





పటాన్ చెరు, అక్టోబర్ 18 (మనం న్యూస్) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు పటాన్ చెరులో అంబరాన్నంటాయి. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడపడుచుల అపురూప పండుగకు సాకి చెరువు కట్ట వేదికగా నిలిచింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు పూల సోయగాలు, జానపద గీతాలు, మహిళల కోలాహలం మధ్య కన్నుల పండువగా సాగాయి. వేలాదిమంది మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను తీసుకొని తరలిరావడంతో సాకి చెరువు కట్ట తెలంగాణ సంస్కృతి వైభవానికి నిలువుటద్దంగా మారింది. ప్రముఖ జానపద, సంగీత గాయకుల బృందాలు ఆలపించిన బతుకమ్మ పాటలకు మహిళలు లయబద్ధంగా నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

అల్లాదుర్గం.. మనం న్యూస్ అక్టోబర్ 18) తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు మండలా లోని ఆయా గ్రామాలలో ఆదివారం మహిళలు, ,అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని గడి పెద్దాపూర్, బహిరన్ దిబ్బ, రాంపూర్, రెడ్డిపల్లి, అప్పాజీపల్లి, వెంకట్రావుపేట్, ఆయా గ్రామాల తో పాటు మండల కేంద్రమైన అల్లాదుర్గంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని ఆయా గ్రామాలలో ప్రకృతిలో సహజంగా లభించే తంగేడు, గునుక, చామంతి, బంతి, సీతమ్మ, తదితర రంగురంగుల పూలతో ప్రతి ఇంటిలో మహిళలు గౌరమ్మను పేర్చి చిన్నారుల నుండి వృద్ధుల దాకా మహిళలు వలయాకారంలో ఒకచోట చేరి సాంప్రదాయ ఆటల పాటలు తో ,భక్తిశ్రద్ధలతో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు.

## సంగారెడ్డి నుంచి తుల్జాపూర్ వరకు పాదయాత్ర

**అమ్మవారిని దర్శించుకున్న సాహితి హాస్పిటల్ ఎండీ రాము**



సంగారెడ్డి అక్టోబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి నుంచి మహారాష్ట్రలోని తుల్జాపూర్ శ్రీ తుల్జాభవానీ అమ్మవారి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టిన సాహితి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాము ఆదివారం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ పాదయాత్ర అనంతరం అమ్మవారి దర్శనం పూర్తి చేసుకోవడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## పోతిరెడ్డిపల్లిలో వైభవంగా శ్రీ దుర్గాభవాని శరన్నవరాత్రి ఉత్సవాలు

**అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.**

సంగారెడ్డి అక్టోబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన శ్రీ దుర్గాభవాని శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, కౌన్సిలర్ పొన్న దశరథ్ రెడ్డి, విఠల్, చిక్కుల మల్లేశం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో జర్నలిస్టులకు ఇంటి నిర్మాణ బిల్లులు

**- అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు కేటాయిస్తాం**

టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గ సన్మాన కార్యక్రమంలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్



మనూర్, అక్టోబర్ 18(మనం న్యూస్): ఇంటి స్థలాలు మంజూరై ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు త్వరలోనే నిర్మాణ బిల్లులు అందజేస్తామని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు కేటాయించేందుకు కృషి చేస్తామని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ అన్నారు. ఆదివారం ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ స్వగృహంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ తో కలిసి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నారాయణఖేడ్ తో పాటు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రస్తుత ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించినట్లు గుర్తు చేశారు. ఇంటి నిర్మాణాలు చేపట్టిన జర్నలిస్టులకు సంబంధించి బిల్లుల ప్రక్రియ ప్రారంభమైందని, త్వరలోనే అర్హులకు బిల్లులు అందజేస్తామని వెల్లడించారు. అలాగే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించేందుకు, ఇల్లు నిర్మించుకునేలా అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి కుటుంబాల భద్రతకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునిగాల మానిక్ ప్రభు, నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు పుట్టి సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం.ఏ ఖైసర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్, కోశాధికారి ఇబ్రహీం, ఉపాధ్యక్షులు అంజనేయులు, శరణప్ప, ఫైయజ్, డెనియల్, సిద్ధరాం, పుండ్లిక్ నాగ్ శెట్టి, మోహన్ రాథోడ్, సలహాదారుడు అరుణ్, బాధ్యులు హబీబ్ ఉల్లా, షహబాజ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ విక్రంగౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా బతుకమ్మ వేడుకలు



**- నందిగామ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**- ప్రముఖ గాయని మంగ్లీ, జంగిరెడ్డి ఆటపాటలతో సందడి**



పటాన్చెరు, అక్టోబర్ 18 (మనం న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు పటాన్చెరు మండలం నందిగామ గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక సర్పంచ్ ఎల్లగొని విక్రంగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. ప్రముఖ గాయని మంగ్లీ, జంగిరెడ్డి పాల్గొని తమ ఆటపాటలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాడిన పాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రముఖ గాయని మంగ్లీ పాటలకు మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. మంగ్లీతో ఫోటోలు దిగేందుకు మహిళలు, యువకులు ఆసక్తి చూపడంతో సంబరాల ప్రాంగణం సందడిగా మారింది. మహిళలు బతుకమ్మలతో సౌకర్యవంతంగా నడిచేందుకు గ్రామంలోని ప్రధాన కూడలిలో ఉన్న హనుమాన్ మందిరం నుంచి చెరువు కట్ట వరకు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేశారు. వేడుకల్లో పాల్గొనే మహిళలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ సర్పంచ్ విక్రంగౌడ్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం మహిళలు బతుకమ్మలతో చెరువు వద్దకు చేరుకుని సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేసి, పూల పండుగకు వీడ్కోలు పలికారు.

**గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటమే లక్ష్యం..**

**- సర్పంచ్ ఎల్లగొని విక్రంగౌడ్**

ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లగొని విక్రంగౌడ్ మాట్లాడుతూ, నందిగామ గ్రామ ప్రజలందరినీ ఒకచోట చేర్చి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న పండుగల వైభవాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామంలోని మహిళలు, యువత, పెద్దలు అందరూ కలిసికట్టుగా పండుగల్లో పాల్గొని ఆనందంగా గడిపేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో ఉండాలని, ప్రతి పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నదే తన ఆకాంక్ష అని సర్పంచ్ విక్రంగౌడ్ స్పష్టం చేశారు. ఈ బతుకమ్మ వేడుకల్లో పటాన్చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, స్థానిక ఉపసర్పంచ్ గోరేమియా, గ్రామ నాయకులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు అండగా పలుగు గోవర్ధన్ రెడ్డి దంపతులు

**పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ.**

**దసరా పండుగ పురస్కరించుకొని నూతన వస్త్రాలు బహుకరణ.**



గుమ్మడిదల ( మనం న్యూస్ ) అక్టోబర్ 18 : గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో పలుగు. స్వర్ణలత గోవర్ధన్ రెడ్డి దంపతులు పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగను పురస్కరించుకొని నూతన వస్త్రాలు బహుమతిగా ఆదివారం నాడు పారిశుద్ధ్య కార్మికులకు వారు అందజేశారు. గత పది సంవత్సరాల నుండి నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని తెలుసుకొని వారికి అండగా నిలవాలని సదుద్దేశంతో నూతన వస్త్రాలు అందజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి తల్లి పలుగు. సత్తెమ్మ, గుమ్మడిదల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు నర్సంపల్లి. రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల. మాధవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సోముల్ల. యాదగిరి, కోశాధికారి తోటపల్లి. మహిపాల్ రెడ్డి, ఆవుల. శ్రీకాంత్, జుర్రు. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి**





మనూర్, అక్టోబర్ 18(మనం న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయమని, నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నియోజకవర్గంలోని కల్హేర్, సిర్గాపూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి రైతు సంక్షేమం, విద్యా అభివృద్ధి, సాగునీటి పంపిణీ, గిరిజన తండాల అభివృద్ధికి సంబంధించిన నాలుగు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**మహదేవ్ పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం - రైతులకు భరోసా:**

మొదటగా కల్హేర్ మండల పరిధిలోని మహదేవ్ పల్లి గ్రామంలో వనకాలం ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సంజీవరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముక వంటి వారని, రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాల్ కు రూ.2,461, సాధారణ రకానికి రూ.2,441 అని, దీనికి అదనంగా సన్న వడ్లకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నామని వివరించారు.

దళారుల మాయమాటలు నమ్మి తక్కువ ధరకు అమ్ముకోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ధాన్యంలో తేమ శాతం నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని ఐకేపీ సిబ్బందికి, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అలాగే ఈ ఏడాది ఎల్నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని, నీటి లభ్యతకు అనుగుణంగా ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, సాగునీటిని, విద్యుత్ ను వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వాడుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

**వసర్ లో రూ.200 కోట్ల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనుల పరిశీలన - విద్యా రంగానికి పెద్దపీట:**

అనంతరం సిర్గాపూర్ మండల పరిధిలోని వసర్ గ్రామ శివారులో మొదటి విడతలో రూ.200 కోట్ల భారీ నిధులతో మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ఇంజనీర్లు, అధికారులతో మాట్లాడి నిర్మాణ ప్రమాణాలు, వినియోగిస్తున్న మెటీరియల్, డిజైన్, తరగతి గదులు, వసతి గృహాలు, ప్రయోగశాలల నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ, పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్య, మెరుగైన మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతోనే ఈ ప్రతిష్టాత్మక విద్యా సంస్థను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ పాఠశాల అందుబాటులోకి వస్తే నారాయణఖేడ్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత ప్రమాణాలను పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

**నల్లవాగు ప్రాజెక్టు కాలువల వెంట క్షేత్రస్థాయి పరిశీలన - చివరి ఆయకట్టు రైతు వరకు నీరు:**

అనంతరం సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టు నుంచి సాగునీటి కాలువలకు నీటి విడుదలను, కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు చేరుతున్న తీరును ఎమ్మెల్యే స్వయంగా కాలువల వెంట తిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగునీటి సరఫరా తీరును పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు నీరు అందుతున్న విధానంపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ నల్లవాగు ప్రాజెక్టు నీరు చివరి ఆయకట్టు వరకు ఉన్న ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు స్వయంగా కాలువల వెంట పర్యటిస్తూ నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని, మధ్యలో ఎవరూ అక్రమంగా మోటార్లు ఏర్పాటు చేసి నీటిని మళ్లించకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టుకు సమీపంలో ఉన్న రైతులు తమ పంటలకు అవసరమైన మేరకే నీటిని వినియోగించుకోవాలని, మిగిలిన నీటిని కాలువల ద్వారా ముందున్న గ్రామాలకు, చివరి ఆయకట్టులోని రైతులకు చేరేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రైతుల మధ్య అపోహలు, అనవసర వివాదాలు సృష్టించే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సాగునీటి పంపిణీ విషయంలో అధికారుల సూచనలు పాటిస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని రైతులకు సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**చందర్ నాయక్ తండా పంచాయతీలో అభివృద్ధి పనుల జాతర - తండాల అభివృద్ధే లక్ష్యం:**

చివరగా సిర్గాపూర్ మండల పరిధిలోని చందర్ నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్నా నాయక్ తండాలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, బిక్య నాయక్ తండాలో రూ.5 లక్షల సీసీ రోడ్డు, వాలు నాయక్ తండాలో రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులను లాంఛనంగా ప్రారంభించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, ముఖ్యంగా గిరిజన తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే రహదారులు మెరుగుపడితే ప్రయాణ సౌకర్యాలు పెరగడంతో పాటు గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. గిరిజన తండాల్లో ప్రజలకు అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పించేందుకు కృషి చేస్తున్నామని, ప్రతి గ్రామం, ప్రతి తండాలో అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు స్థానిక అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడం తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, చందర్ నాయక్ తండా సర్పంచ్ కేతవత్ రుక్మిణి పుల్ సింగ్, ఆత్మ చైర్మన్ వినోద్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదవ్ రెడ్డి, శివాజీ పాటిల్, హన్మంతు రావు, మోహన్, పండరి, విఠల్ రెడ్డి, దేవ రెడ్డి, జైరాజ్, సంగ్రామ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఐకేపీ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభివృద్ధికి ఆకర్షితుడై పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకుడు నాగరాజు

**మక్త వెంకటాపురంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి దాడే నాగరాజు..**

**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నాయకులు...**



మనం న్యూస్ రేగోడ్ అక్టోబర్ 18: రేగోడ్ మండలం మక్త వెంకటాపురం గ్రామానికి చెందిన దాడే నాగరాజు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన నాగరాజు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు నాగరాజు తెలిపారు.

ఈ సందర్భంగా రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబరావు, పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్, రేగోడ్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పర్వీన్ సుల్తానా చోటు మియా సర్పంచ్ సంగమేశ్వర్, తదితరులు నాగరాజుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నె విజయభాస్కర్, మాజీ ఎంపీటీసీ మన్నె నరేందర్, మాజీ జెడ్పీటీసీ రాజేంద్ర పటేల్, వెంకటాపురం సర్పంచ్ నాగమల్ల సంగమేశ్వర్, వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా, ఫజిల్, వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కోహెడలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

కోహెడ, అక్టోబర్ 18 (మనం న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా, ప్రకృతి ప్రేమకు ప్రతిరూపంగా, మహిళల ఐక్యతకు నిదర్శనంగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ . కోహెడ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాను తీరొక్కపూలతో అందంగా అలంకరించి ప్రధాన కూడళ్ళల్లో అధిష్టింపజేసి బతుకమ్మ సంబరాలను ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం బతుకమ్మలను గ్రామ చెరువులలో నిమజ్జనాలు చేసి గౌరమ్మలను కొలుచుకొని పసుపు కుంకుమలను సమర్పించుకున్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**- దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆదర్శ్ రెడ్డి**

రామచంద్రాపురం, అక్టోబర్ 18 (మనం న్యూస్): అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం రామచంద్రాపురం డివిజన్లోని



మల్లికార్జున నగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని భారతీనగర్ డివిజన్ ఓల్ ఎంఐజీ కాలనీలో ఠాకూర్ సింగ్ ఆధ్వర్యంలో, బీహెచ్ఈఎల్ టౌన్షిప్లో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. దేవి నవరాత్రులు అమ్మవారి శక్తి, వైభవానికి ప్రతీకలని పేర్కొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరికీ శాంతి, సంతోషాలు కలగాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, పరమేష్ యాదవ్, భాస్కర్ ముదిరాజ్, చిన్న, సురేందర్, సంపత్ గౌడ్, రాకేష్ రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆనందమే తమ లక్ష్యం

**- బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే, ఎంపీ, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కర్**





మనూర్,అక్టోబర్ 18(మనం న్యూస్): నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ పట్టణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తన సతీమణి అనుపమతో కలిసి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ తన సతీమణి ఉమ శెట్కర్ తో కలిసి, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శెట్కర్ పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడేందుకు, నిమజ్జనం చేసేందుకు మెట్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం ఈ ఏడాది బతుకమ్మ మెట్ల నిర్మాణంతో పాటు మహిళలకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు సీసీ రోడ్డు నిర్మాణాన్ని కూడా పూర్తి చేశామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, మహిళల ఆనందం, సౌకర్యాలు, పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఎల్నినో ప్రభావాలను సమిష్టిగా ఎదుర్కొందాం:

ప్రస్తుత పరిస్థితుల్లో ఎల్నినో ప్రభావాల నేపథ్యంలో నీటి లభ్యత, విద్యుత్ వినియోగం విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. నీటిని వృధా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించాలని, విద్యుత్ ను కూడా పొదుపుగా ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఇంటి నిర్వహణలో పొదుపునకు మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తారని, నీరు, విద్యుత్ ఆదా చేయడంలో కూడా మహిళలు ముందుండాలని కోరారు. మహిళలతో పాటు ప్రతి ఒక్కరూ ఈ అంశాన్ని బాధ్యతగా తీసుకొని, వ్యక్తిగత స్థాయి నుంచి కుటుంబం, గ్రామం, పట్టణం వరకు పొదుపు చర్యలు పాటించాలని అన్నారు.

నీరు, విద్యుత్ వంటి వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలందరూ సమన్వయంతో ముందుకు సాగితే ఎల్నినో ప్రభావాల వల్ల ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## బొల్లారం డివిజన్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**బతుకమ్మ పాటలతో మార్మోగిన వీధులు.. ఆటపాటలతో అలరించిన మహిళలు.**



ఐడిఏ బొల్లారం,19,మనం న్యూస్: బొల్లారం డివిజన్ పరిధిలో ని బతుకమ్మ ఘాట్ దగ్గర సద్దుల బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు.ఒక్కేసి పువ్వేసి.. చందమామ.. ఒక్క జాములాయే చందమామ.. రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.. అంటూ మహిళల బతుకమ్మ పాటలతో బొల్లారం డివిజన్ లో మార్మోగింది. ఆదివారం పట్టణంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సంప్రదాయబద్ధంగా బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారులు, మహిళలు డీజే బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీధివీధినా బతుకమ్మ పాటలు మార్మోగడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువతులు, చిన్నారులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ బలమైన పునాది

**బాలు ముదిరాజ్**

గజ్వేల్ అక్టోబర్ 18 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం బీజీ వెంకటాపూర్ గ్రామంలో బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఆడపడుచులకు ఆత్మగౌరానికి ప్రతీక గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ ముదిరాజ్ ,ఉపసర్పంచ్ బాబు ముదిరాజ్ పాలకవర్గ సభ్యులు అన్నారు.తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని ఇది తెలంగాణ ప్రజల జీవనం విధానానికి ప్రతిబింబమని పేర్కొన్నారు తొమ్మిది రోజులపాటు తంగేడు గునుగు బంతి చామంతి తదితర రంగురంగుల పూల తోటి బతుకమ్మలను పేర్చి ఆడపడుచులు ఆడి పాడే వేడుకల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఐక్యత స్పష్టంగా కనిపిస్తున్నాయని వివరించారు బతుకమ్మల్లో ఉపయోగించే పూలకు ఔషధ గుణాలు ఉండటంతో పాటు ప్రకృతితో మమేకమై జీవించాలని సందేశాన్ని ఈ పండుగ దిస్తుందని తెలిపారు ప్రకృతి ఆధారించడంలో తెలంగాణ సాంస్కృతిలో అంతర్భాగమని బతుకమ్మలను మహిళనే తయారు చేసే పూజించడం మహిళా మణులు విదర్శనమని పేర్కొన్నారు.

# దొంగను మూడు గంటల్లోనే పట్టుకున్న కోహెడ పోలీసులు

**రూ.28 వేల నగదు స్వాధీనం**

**పోలీసులకు గ్రామస్తుల అభినందనలు**

కోహెడ, అక్టోబర్ 18 (మనం న్యూస్): సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నాగసముద్రాల గ్రామంలో గ్యాస్ కనెక్షన్ ఉచితంగా మంజూరైందని నమ్మించి ఓ మహిళను మోసం చేసి నగదు కాజేసిన వ్యక్తిని కోహెడ పోలీసులు మూడు గంటల్లోనే పట్టుకున్నారు.

వివరాల్లోకి వెళితే..నాగసముద్రాల గ్రామానికి చెందిన కడారి లచ్చవ్వ ఇంటికి శనివారం ఉదయం 9 గంటల సమయంలో ఓ వ్యక్తి వచ్చాడు. మీ కుమారుడు రామచంద్రం పేరుపై ఉచిత గ్యాస్ కనెక్షన్ మంజూరైందని, అందుకోసం రూ.2,500 చెల్లించాలని నమ్మించి ఆమె నుంచి డబ్బులు తీసుకున్నాడు. అనంతరం ఇంట్లో ఉన్న గ్యాస్ కనెక్షన్ను అధికారులు తనిఖీ చేస్తారని, ఇంట్లోని వస్తువులను పరిశీలిస్తారని మాయమాటలు చెప్పాడు.ఈ క్రమంలో ఇంట్లోని బొడ్ల సంచిలో సుమారు రూ.27 వేల నగదు ఉందని గమనించిన నిందితుడు, ఆ సంచిని పీటపై పెట్టగానే దానిని తీసుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో బాధితురాలు, గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న కోహెడ పోలీసులు ప్రత్యేక బృందం ( ఐడి పార్టీ ) సహకారంతో రంగంలోకి దిగి, సుమారు మూడు గంటల్లోనే నిందితుడిని పట్టుకున్నారు.




అతడి వద్ద నుంచి రూ.28 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అభిలాష్ వెల్లడించారు. నిందితున్ని పర్వతం రాజు తండ్రి రాములు గా గుర్తించిన పోలీసులు ఇతని స్వగ్రామం రఘునాథపల్లి, జనగాం జిల్లా. గతంలో కూడా ఇతనిపై చుట్టుపక్కల జిల్లాలలో 15 కు పైగా కేసులు నమోదు కావడం అయినది మరియు ఇతనిపై రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ నందు హిస్టరీ షీట్ కూడా కలదు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 112 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై అభిలాష్ కోరారు. త్వరితగతిన స్పందించి నిందితుడిని పట్టుకున్న కోహెడ పోలీసులకు నాగసముద్రాల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.

---




# మొగుడంపల్లి మండలంలో 9 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సహాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు**

జహీరాబాద్ అక్టోబరు 18 మనం న్యూస్: మొగుడంపల్లి మండల పరిధిలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ఎఫ్) పథకం ద్వారా మంజూరైన మొత్తం 2 లక్షల 38 వేయిల రూపాయల విలువైన చెక్కులను జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. మొగుడంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కేఎంఆర్ ఈ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం అందుబాటులో ఉన్న సహాయ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

**లబ్ధిదారుల వివరాల వివరాలివే...**

**మండల కేంద్రమైన మొగుడంపల్లికి చెందిన...**

1. రియాజ్ ఉద్దీన్ - రూ.9,000
2. నేతాజీ సుజాత - రూ.24,000
3. కమ్మలు సుమతి - రూ.13,500
4. విశ్వనాథ్ - రూ.87,000
5. కరుణ - రూ.33,000

**విట్టునాయక్ తండాకు చెందిన...**

6. చౌవాన్ అనిత - రూ.25,000
7. రామావత్ రామచంద్ర - రూ.7,000

జాడి మల్కాపూర్ గ్రామానికి చెందిన...

8. ఎర్ర గొల్ల శ్రీవాణి - రూ.15,000

**మీర్జంపల్లి తండాకు చెందిన...**

9. లక్ష్మీబాయి - రూ.22,500

ఈ కార్యక్రమంలో సంజు పవార్, రాములు, వెంకట్, కృపాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గురుజువాడలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సంప్రదాయబద్ధంగా బతుకమ్మలతో మహిళల సందడి**

**సర్పంచి ప్రియాంక రాజేందర్ ఆధ్వర్యంలో వేడుకలు**

జహీరాబాద్ అక్టోబరు 18 మనం న్యూస్: కోహిర్ మండలం గురుజువాడ గ్రామ పంచాయతీ ఆవరణలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచి ప్రియాంక రాజేందర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఏర్పాటు చేసి సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు.వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేం బతుకమ్మ పండుగను గ్రామ మహిళలు ఉత్సాహంగా జరుపుకోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. మహిళలు ఐకమత్యంతో పండుగలో పాల్గొని సంప్రదాయాలను కాపాడుకోవడం అభినందనీయమన్నారు.గ్రామ సర్పంచి ప్రియాంక రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు, చిన్నారుల ఉత్సాహంతో గ్రామమంతా పండుగ శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సాయికుమార్ గ్రామ పెద్దలు బి. జిన్ రాజ్, రామ్ రెడ్డి, బర్కత్త అలీ మహిళల చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గురువు నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న శిష్యుడైన ఎమ్మెల్యే మాణిక్ రావు





జహీరాబాద్ అక్టోబరు 18 మనం న్యూస్: జహీరాబాద్: పట్టణంలోని శిల్పా వెంచరులో జరిగిన రూబెన్ సార్ (జహీరాబాద్ ఎమ్మెల్యే కేఎంఆర్ గురువు) నూతన గృహప్రవేశ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు (శిష్యుడు) పాల్గొని, శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఎంఆర్ తన చిన్ననాటి స్నేహితులను కూడా ఆత్మీయంగా కలుసుకుని, పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ వారితో సరదాగా ముచ్చటించారు. చిన్ననాటి స్నేహబంధాలను గుర్తుచేసుకుంటూ ఆప్యాయంగా గడిపిన ఈ సమయం అందరిలో ఆనందాన్ని నింపింది.

# రంగదాంపల్లిలో ఘనంగా బతుకమ్మ నిమజ్జన వేడుకలు

**బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి**

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ**

మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 18: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు రంగదాంపల్లిలో ఘనంగా నిర్వహించారు. తన సొంత గ్రామమైన రంగదాంపల్లిలో నిర్వహించిన బతుకమ్మ నిమజ్జన కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని గ్రామస్థులతో కలిసి పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో





బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులు సైతం బతుకమ్మ ఆటల్లో పాల్గొని పండుగకు మరింత శోభను తీసుకొచ్చారు. అనంతరం మహిళలు, గ్రామస్థులు కలిసి బతుకమ్మలను నిమజ్జనం చేసి భక్తిశ్రద్ధలతో గౌరమ్మకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న మన సంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు వాటి గొప్పతనాన్ని తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

గ్రామస్థులందరూ ఐకమత్యంతో బతుకమ్మ పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ వేడుకలతో రంగదాంపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, చిన్నారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ నిమజ్జన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

# దసరా వేళ పారిశుధ్య కార్మికులకు రాజ్‌కుమార్ కానుకలు

– ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్తంగి డివిజన్ కార్మికులకు దసరా కానుకల పంపిణీ

– మహిళలకు గద్వాల్ చీరలు, పురుషులకు రేమండ్స్ వస్త్రాలు, రూ.500 నగదు అందజేత



పటాన్చెరు, అక్టోబర్ 18 (మనం న్యూస్): సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని ఆర్కే ఫౌండేషన్ ఛైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు కాల్వగడ్డ రాజ్కుమార్ అన్నారు. పండుగల సమయంలో శ్రమజీవుల కుటుంబాల్లోనూ ఆనందం వెల్లివిరియాలనే ఉద్దేశంతో పారిశుధ్య కార్మికులకు దసరా కానుకలు అందజేయడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని ఆదివారం పటాన్చెరు పరిధిలోని వెలిమెలలోని తన నివాసంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ముత్తంగి డివిజన్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కాల్వగడ్డ రాజ్కుమార్ దసరా కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులకు గద్వాల్ చీరలు, పురుష కార్మికులకు రేమండ్స్ వస్త్రాలతో పాటు ప్రతి ఒక్కరికీ రూ.500 నగదును అందజేశారు. పండుగ వేళ కార్మికుల కుటుంబాల్లో సంతోషం నింపాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పారిశుధ్య కార్మికుల సేవలకు గుర్తింపునివ్వాలి..**
**– ఆర్కే ఫౌండేషన్ ఛైర్మన్ కాల్వగడ్డ రాజ్కుమార్**

ఈ సందర్భంగా కాల్వగడ్డ రాజ్కుమార్ మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ తమ విధులను అంకితభావంతో నిర్వహిస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఎండ, వానను లెక్కచేయకుండా వీధులు, రహదారులు, కాలనీలను శుభ్రంగా ఉంచడంలో వారి కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. పండుగలు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపుతాయని, సమాజం కోసం నిరంతరం శ్రమించే కార్మికులు కూడా తమ కుటుంబాలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలన్నదే తన ఉద్దేశమని పేర్కొన్నారు. కార్మికుల సేవలకు గౌరవం ఇవ్వడం, వారి కష్టాల్లో తోడుగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించి ఈ దసరా కానుకలను అందజేసినట్లు వివరించారు.

**కార్మికులకు ' ఆర్కే ఫౌండేషన్ ' అండగా ఉంటుంది..**

సమాజ అభివృద్ధిలో శ్రమజీవుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్న రాజ్కుమార్, పారిశుధ్య కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన వంతు సహకారం అందించేందుకు ఆర్కే ఫౌండేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సేవా కార్యక్రమాల ద్వారా పేదలు, కార్మికులకు అండగా నిలవడమే ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. దసరా పండుగ సందర్భంగా తమను గుర్తించి కానుకలు అందజేయడంపై మున్సిపల్ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కాల్వగడ్డ రాజ్కుమార్కు కృతజ్ఞతలు తెలియజేశారు.





సంగారెడ్డి జిల్లా పోలీసు ఆయుధాగారంలో

## ఆయుధ పూజ నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి అక్టోబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి : దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పోలీసు ఆయుధాగారం, మోటర్ వెహికిల్ సెక్షన్ లలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖలో విధులు నిర్వహించేందుకు ఉపయోగించే ఆయుధాలకు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, జిల్లా ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల రక్షణకు పోలీసు శాఖ నిరంతరం కట్టుబడి ఉంటుందని తెలిపారు.

దసరా పండుగ సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, ఆయుధాలు పోలీసు విధుల్లో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపిఎస్., డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఏఆర్ డిఎస్పీ నరేందర్, ఆర్.ఐ లు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, టౌన్ సిఐ రాము నాయుడు పోలీసు అధికారులు, ఆయుధాగార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బొల్లారం పూరి జగన్నాథ్ ఆలయంలో దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి

ఐడిఏ బొల్లారం, అక్టోబరు 19: మనం న్యూస్: బొల్లారం పూరి జగన్నాథ్ దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు అత్యంత వైభవంగా ఏర్పాటు చేసిన దుర్గామాత పూజా మహోత్సవంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఈ పూజకు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీ ఆనంద్ కృష్ణారెడ్డిగారికి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దుర్గామాత పూజకు నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆ జగన్మాత దివ్య ఆశీస్సులతో బొల్లారం పట్టణ ప్రజలతో పాటు అందరూ ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని మనసారా ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, బీజేపీ నాయకులు, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మోత్కులపల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





అక్కన్నపేట ఆగస్టు.18(మనం న్యూస్): అక్కన్నపేట మండలం మోత్కులపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, ఆడపడుచులు రంగురంగుల పూలతో అందంగా అలంకరించి బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామ ప్రజలు ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏల్పుగొండ కొమురమ్మ , రవీందర్ వార్డు సభ్యులు గ్రామ శాఖ అధ్యకులు కందరపు రాజమౌళి, మాజీ సర్పంచ్లు గోర్ల కుమారస్వామి, రాగుల సమ్మయ్య, పెద్దతండ మాజీ సర్పంచ్ సక్రు నాయక్,నాయకులు బావు సదానందం, పంజసంపతి, యూత్ అధ్యక్షులు గుండ్రబోన రాజు,ప్రజలు, మహిళలు ఆడపడుచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

ఆడపడుచుల ఆటపాటలతో సద్దుల బతుకమ్మ సందడి

ఘనంగా బతుకమ్మ వేడుకలు.. ప్రత్యేక ఏర్పాట్లపై హర్షం

ప్రత్యేక ఆకర్షణగా అలంకరించిన బతుకమ్మ

మనం న్యూస్, రేగోడు, అక్టోబర్ 18: రేగోడు మండలంలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పర్వీన్ చోటుమియా మండల ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్క ృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ అని ఆయన పేర్కొన్నారు. మహిళల ఐక్యతకు, సామూహిక శక్తికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానం, ఆచార సంప్రదాయాలు, ప్రకృతితో ముడిపడిన అనుబంధాన్ని ఈ పండుగ ప్రతిబింబిస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రత్యేక ఆకర్షణగా అలంకరించిన కె. హేమలత బతుకమ్మ వద్ద మహిళలు, చిన్నారులు ఫోటోలు, సెల్ఫీ దిగారు. పండుగ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసిన సర్పంచ్, కార్యవర్గానికి ఆడపడుచులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పోచయ్య, మాజీ ఎంపీటీసీ మన్నె నరేందర్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట కోమటి చెరువులో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు





**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ**

మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 18: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు వద్ద అంగరంగ వైభవంగా జరిగాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుకల్లో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పండుగ సంబరాలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా పట్టణంలోని మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి కోమటి చెరువు వద్దకు చేరుకున్నారు. బతుకమ్మ పాటలు, కోలాటాలు, ఆటపాటలతో చెరువు పరిసర ప్రాంతమంతా పండుగ శోభను సంతరించుకుంది. మహిళల సందడి, బతుకమ్మ పాటలతో కోమటి చెరువు పరిసరాలు మార్మోగాయి.

వేడుకల్లో పాల్గొన్న పూజల హరికృష్ణ మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. దీంతో వేడుకల్లో మరింత ఉత్సాహభరితమైన వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.

బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతను చాటిచెప్పడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పే ఇలాంటి పండుగలను ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

సిద్దిపేట పట్టణ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కోమటి చెరువు వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలు కన్నులపండువగా సాగాయి.

ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, మైనారిటీ జిల్లా చైర్మన్ రషద్, మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ అతిఫ్, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్, ప్రభాకర్, చోట అజమాత్, దస్తగిరి, ఫైసల్, షాను, ఆసిఫ్, ముబషీర్, ఫెరోజ్, ఫడోస్, దుర్గాప్రసాద్, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ఎస్ఐ మధుసూదన్ రెడ్డి**



సంగారెడ్డి అక్టోబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి దసరా పండుగ సెలవుల నేపథ్యంలో ప్రజలు ప్రయాణాలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి సూచించారు. పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని, చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగి విషాదం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పండుగ సెలవుల్లో పిల్లలు చెరువులు, కుంటలు, కాలువలు, బావులు, ఈత కొలనుల వద్దకు ఒంటరిగా వెళ్లకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని ఈతకు వెళ్లే సమయంలో పెద్దలు తప్పనిసరిగా తోడుండాలని, నీటి లోతు తెలియని ప్రాంతాల్లోకి దిగకుండా చూడాలని తెలిపారు. పండుగల సందర్భంగా ప్రయాణాలు చేసేవారు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు. అతివేగం, ర్యాష్ డ్రైవింగ్కు దూరంగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రజలందరూ పోలీసుల సూచనలు పాటిస్తూ వ్యక్తిగత భద్రతకు, కుటుంబ సభ్యుల రక్షణకు ప్రాధాన్యతనివ్వాలని దసరా, బతుకమ్మ పండుగలను ప్రజలందరూ సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలకు ఎస్ఐ విజ్ఞప్తి చేశారు

## హనుమాన్ మందిరంలో వైభవంగా 229వ నగర సంకీర్తన



జహీరాబాద్ అక్టోబరు 18 మనం న్యూస్: శ్రీలప్రభు పాదుల ఇస్కాన్ జహీరాబాద్ ఆధ్వర్యంలో 229వ నగర సంకీర్తన ఆదివారం శాంతినగర్లోని హనుమాన్ మందిరం వద్ద వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో హరినామ సంకీర్తనలు ఆలపిస్తూ, నృత్యాలు చేస్తూ ఆధ్యాత్మిక సందడి నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో భగవద్గీతలోని 3వ అధ్యాయం, 8వ శ్లోకం నియతం కురు కర్మ త్వం కర్మ జ్యాయో హ్యకర్మణః పై వివరణ అందించారు. మనిషి తన కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా నిర్వర్తించాలని, కర్మను విడిచిపెట్టడం కంటే విధిగా చేయవలసిన పనులను బాధ్యతతో ఆచరించడం ఉత్తమమని ఈ శ్లోకం తెలియజేస్తుందని వివరించారు. కర్తవ్య నిర్వహణ ద్వారా జీవన పురోగతితో పాటు ఆధ్యాత్మిక అభివృద్ధిని కూడా సాధించవచ్చని పేర్కొన్నారు.హరినామ సంకీర్తనతో భగవంతుని నామస్మరణ చేయడం ద్వారా మనశ్శాంతి, భక్తిభావం పెంపొందుతాయని భక్తులకు వివరించారు. భక్తుల హరినామ సంకీర్తనలు, నృత్యాలతో హనుమాన్ మందిరం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

ఈ సందర్భంగా శాంతినగర్ కు చెందిన చిన్నారులు వివిధ దేవతామూర్తుల చిత్రాలను చిత్రించి భక్తుల ముందు ప్రదర్శించారు. వారికి నగర సంకీర్తన ద్వారా బహుమతులు అందజేశారు.

# జహీరాబాద్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఆటపాటలు, నృత్యాలతో సందడి చేసిన మహిళలు విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన పద్మశాలి సంఘం**



జహీరాబాద్ అక్టోబరు 18 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి భవనం, శ్రీ మార్కండేశ్వర మందిరం ప్రాంగణంలో శనివారం రాత్రి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం జహీరాబాద్ అధ్యక్షులు గడ్డం జనార్దన్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు. మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలు, నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమమంతా ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. మహిళలందరూ కలిసికట్టుగా పండుగను జరుపుకోవడం ద్వారా ఐకమత్యం, సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణకు ఈ వేడుకలు దోహదపడతాయని పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్ పేర్కొన్నారు. బతుకమ్మ సంబరాలతో పద్మశాలి భవనం, మార్కండేశ్వర మందిరం ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా భీమనపల్లి వీరమణికి మొదటి బహుమతి కింద మూడు వేల రూపాయల నగదును తెలంగాణ జాగో రాష్ట్ర అధ్యక్షులు పగిడిమర్రి రాములు అందజేయగా, రెండవ బహుమతి కింద ఒక్కొక్కరికి 2500 రూపాయల నగదును బూస మాణికరావు అండ్ సన్స్ జ్యూవలరీ యజమాని నటరాజ్, గడ్డం వినయ్ కుమార్ లు, తృతీయ బహుమతి కింద పద్మశాలి సంఘం ద్వారా 1500 రూపాయల నగదు,రాజేష్ టెక్స్టైల్స్ యజమాని దోమల పండరి 1500 రూపాయల నగదును అందజేశారు. వీటితోపాటు ఐదుగురికి 1000 రూపాయల వంతున ప్రోత్సాహక బహుమతులను సంఘం ప్రదానం చేసింది. అదేవిధంగా ఉమా మహేశ్వరి ఎంటర్ ప్రైజెస్ యజమాని గడ్డం సరిత గడ్డం గోపాల్ దంపతులు బతుకమ్మను పేర్చి ప్రదర్శించిన 60 మంది మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు, రాచన్నపేట్, ఆర్యనగర్, గడ్డం గల్లీ, లక్ష్మీ గల్లీ, చెన్నారెడ్డి నగర్, దత్తగిరి కాలనీకి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.





## ప్రకృతిని, పూలను పూజించే పండగ బతుకమ్మ

- కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు
- బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత

పటాన్ చెరు, అక్టోబర్ 18 (మనం న్యూస్) : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ప్రకృతిని, పూలను ఆరాధించే పండుగ బతుకమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ లోని ఆయన నివాసంలో తన సతీమణి నీలం కవిత సద్దుల బతుకమ్మ సందర్భంగా ఏర్పాటు చేసిన బతుకమ్మను భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రమంతా గ్రామ గ్రామాన అక్క చెల్లెలు సంబరంగా నిర్వహించుకునే పూల పండగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ పాటలతో ఆటలతో తమ సంతోషాన్ని ఇతరులతో పంచుకునే సామాజిక సంబురం ఈ పండగ అని కొనియాడారు. పూలనే దేవతగా కొలిచే గొప్ప సంస్కృతి, సాంప్రదాయం మన తెలంగాణకే దక్కిందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వానికి ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుందని స్పష్టం చేశారు.

మహిళలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలు జరుపుకోవాలని కోరారు. ఆ గౌరీ మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పరిఢవిల్లాలని ఆకాంక్షించారు.



## జిన్నారం, గడ్డపోతారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన కమిటీల ఏర్పాటు

- జిన్నారం అధ్యక్షులుగా ఎర్రవల్లి ప్రవీణ్, గడ్డపోతారం అధ్యక్షునిగా సమ్ము మహేందర్ నియామకం
- నూతన అధ్యక్షులు, కమిటీ సభ్యులను సన్మానించిన కాట శ్రీనివాస్ గౌడ్

రామచంద్రాపురం, అక్టోబర్ 18 (మనం న్యూస్): పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన కమిటీలు ఏర్పాటయ్యాయి. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీల అధ్యక్షులు, సభ్యులను పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిన్నారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎర్రవల్లి ప్రవీణ్, గడ్డపోతారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సమ్ము మహేందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారిని అభినందించిన కాట శ్రీనివాస్ గౌడ్.. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

అలాగే నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. నూతన అధ్యక్షులు, కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

- మహిళలతో కలిసి ఆటపాటల్లో సందడి
- దుర్గామాతకు ప్రత్యేక పూజలు
- ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్ష



రామచంద్రాపురం, అక్టోబర్ 18 (మనం న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని పాత రామచంద్రాపురం శ్రీ పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ పాటలు పాడుతూ, ఆటలాడుతూ పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. వారితో మమేకమై ఆటపాటల్లో సందడి చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు.

**తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ..**

**- మహిళా కాంగ్రెస్ నేత కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

ఈ సందర్భంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బతుకమ్మ పండుగ మహిళల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు, మన ప్రాంతీయ సంస్కృతి వైభవాన్ని చాటిచెబుతుందని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించడంతో పాటు ప్రజల మధ్య ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ గౌడ్, ఈశ్వర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేఎంఆర్







జహీరాబాద్ అక్టోబరు 18 మనం న్యూస్:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామ సర్పంచి చల్లా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, వార్డు సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఈ సద్దుల బతుకమ్మ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు పాల్గొన్నారు.అదే విధంగా జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ కురుమ, మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, పార్టీ నాయకులు, తదితరులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, అతని సహచరులు మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, తెలంగాణ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపని వారు పేర్కొన్నారు.

తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ఆత్మీయతకు, సాంస్కృతిక వైభవానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ పండుగలను ఘనంగా నిర్వహించుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు గోవర్ధన్ రెడ్డి, మొహమ్మద్ చష్మోద్దీన్, మోహన్ రాథోడ్,నాయకులు అరుణ్ ,విజయ్,అల్గోల్ ఉప సర్పంచి బుజ్జమ్మ,వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, రాజా సాబ్,వీరన్న, అలోక్, అనిల్, చంద్రప్ప, మొహమ్మద్ ఇస్మాయిల్,నర్సిములు, నాగప్ప, నరేష్ రెడ్డి, సయ్యద్ తాహేర్,రామ్ రెడ్డి,నర్సింలు, షోయబ్,మధుసూదన్ రెడ్డి,మహేష్, సాయి రెడ్డి,నర్సింలు, ఐక్కన్న, వెంకట్ సంగమేశ్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేకొండ గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు




అక్కన్నపేట ఆగస్టు.18(మనం న్యూస్): అక్కన్నపేట మండలం రేగొండ గ్రామంలోని సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ వణేష్ చేతుల మీదుగా వినూతనంగా పూవులతో రంగు రంగుల అరవిల్లుల ఊరు పేరు మీదుగా బతుకమ్మ పైన సర్పంచ్ వణేష్అనే పేరు మీద బతుకమ్మ అలంకరించడం జరిగింది

ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, ఆడపడుచులు రంగురంగుల పూలతో అందంగా అలంకరించి బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామ ప్రజలు ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని సర్పంచ్ రమేష్ తెలిపారు

# బీరంగూడలో ఘనంగా బతుకమ్మ సంబరాలు







**- మధుప్రియ పాటలతో హోరెత్తిన జయలక్ష్మి నగర్**
**- అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**
**- మహిళల ఆటపాటలు, కోలాటాలతో సందడిగా మారిన ప్రాంగణం**
**- నందారం నరసింహా గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం**

అమీన్పూర్, అక్టోబర్ 18 (మనం న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరాలు బీరంగూడలో అంగరంగ వైభవంగా జరిగాయి. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని బీరంగూడ డివిజన్ పరిధి జయలక్ష్మి నగర్ కాలనీలోని సాయి స్కూల్ ఆవరణలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సినీ, జానపద గాయని మధుప్రియ ముఖ్య అతిథిగా హాజరుకావడంతో సంబరాలకు మరింత ప్రత్యేకత సంతరించుకుంది. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు, యువతులు, చిన్నారులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, లయబద్ధంగా చప్పట్లు కొడుతూ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. గాయని మధుప్రియ ఆలపించిన బతుకమ్మ, జానపద గీతాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది. ఆమె పాటలకు మహిళలు ఉత్సాహంగా స్పందించడంతో జయలక్ష్మి నగర్ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.



## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక

ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ కలిసికట్టుగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలకు విస్తృత గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ జానపద గీతాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన గాయని మధుప్రియ తమ ఆహ్వానాన్ని మన్నించి వేడుకలకు హాజరై స్థానిక మహిళల్లో ఉత్సాహాన్ని నింపడం సంతోషంగా ఉందన్నారు.

## ఆత్మీయ ఆహ్వానం.. మధుప్రియ ఆనందం

అనంతరం గాయని మధుప్రియ మాట్లాడుతూ..గతంలో వినాయక నిమజ్జన వేడుకలకు బీరంగూడకు వచ్చిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. మరోసారి సద్దుల బతుకమ్మ వంటి సంప్రదాయ పండుగలో పాల్గొనే అవకాశం కల్పించిన నందారం నరసింహా గౌడ్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై చూపుతున్న అభిమానం వెలకట్టలేనిదని, ఇంతటి ఆత్మీయ వాతావరణంలో మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.

## నిర్వాహకులకు మహిళల అభినందనలు..

తమ కాలనీలో బతుకమ్మ వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన నందారం నరసింహ గౌడ్ దంపతులకు స్థానిక మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా సంబరాలను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నరసింహ గౌడ్ దంపతులు, వారి కుటుంబ సభ్యులపై గౌరమ్మ, దుర్గామాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు, యువకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# గిరి 'జన' వైద్యులు అక్కా చెల్లెలు



**పేదరికాన్ని జయించిన పట్టుదల**
**వ్యవసాయ పనుల్లో తల్లిదండ్రులకు తోడు**
**కూలీ పనులు చేస్తూ పై చదువులు**
**అయినా ఎంబిబిఎస్ లో ఫ్రీ సీట్లు సాధించిన అఖిల, నివేజిత**
**పేదలు, వెనుకబాటుగా మిగిలిన తమ వర్గానికి సేవలందిస్తామంటున్న కాబోతున్న డాక్టర్లు**
**అఖిల, నివేజితల పట్టుదలను చూసి చెరో రూ 50 వేలు ఆర్థిక సహాయం అందించిన హరీష్ రావు**
**పిన్ రెడ్డి యెల్లారెడ్డి**

సిద్దిపేట అక్టోబర్ 18 (మనం ప్రతినిధి): డాక్టర్ సీటు సాధించాలంటే ఇంట్లో ఉన్నత చదువులు చదివినవారుండి ఆర్థికంగా బాగా ఉన్నవారై ఉంటేనే సాధ్యమన్నది ఒకప్పుడు. ఇప్పుడు అ ఆ లు రాని అమ్మా నాన్నలకు వృత్తి పనుల్లో ఆసరవుతూ పేదరికాన్ని సవాలు చేస్తూ సర్కార్ బడిలో చదివి ఉచిత డాక్టర్ సీటు సాధించడం యువతరానికి ఆదర్శం. మారుమూల గ్రామాల నుండి అందునా వంటింటికే పరిమితమవుతారన్న మహిళలు ఉన్నత చదువుల్లో రాణించడం మహిళా చైతన్యానికి నిదర్శనం.

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పలుగుతాండ మారుమూల గ్రామానికి చెందిన వడిత్య అఖిల (20), వడిత్య నివేజిత (19) పట్టుదలతో పేదరికాన్ని సవాలు చేస్తూ సర్కార్ బడిలో చదివి ఎంబిబిఎస్ ఉచిత సీట్లను సాధించుకున్నారు. తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో సహాయపడుతూ చదువు ఫీసుల కోసం అవసరమైతే కూలి పని చేసి డబ్బు జమ చేసుకున్న పరిస్థితులు వీరివి.



అనుకున్నది సాధించాలన్న పట్టుదల ఒకరితో మరొకరు తగ్గకుండా చదువుల్లో పోటీ తత్వంతో లక్ష్యం చేరాలన్న ఇద్దరి సంకల్పం అక్కాచెల్లెళ్లను ఉన్నత శిఖరాలకు చేర్చింది. అతి చిన్న వయసులో వైద్య చదువుకు అర్హత సాధించి పెట్టింది. దీని వెనుక 'అక్కాచెల్లెళ్ల కఠోర దీక్ష, దృఢ సంకల్పం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వారి పేదరికం చదువులకు పెట్టుబడిగా నిలిచాయి'. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పలుగు తండా గ్రామానికి చెందిన వడిత్య నివేజిత 19, వడిత్య అఖిల 20 సర్కార్ బడిలో చదివి ఎంబిబిఎస్ ఉచిత సీటు సాధించడం మామూలు విషయం కాదు.



## పేదరికంలో పుట్టి

పలుగుతాండ గ్రామంలోని యాదు నాయక్, పాపి బాయి దంపతుల బిడ్డలు ఈ ఇరువురు అక్క చెల్లెళ్లు అఖిల, నివేజితలు. వీరికి ఒక అన్న, ఒక అక్క ఉండగా అక్క వివాహమైంది. ఎకరంన్నర భూమి లో వ్యవసాయం చేసుకుంటున్న చిన్న రైతు కుటుంబం వీరిది. పని లేనప్పుడు ఇతరులకు కూలి పనులకు కూడా వెళ్తారు. అఖిల, నివేజితలు పూర్తిగా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారు.

## ఇద్దరికీ మెడిసిన్ ఫ్రీ సీట్లు

అఖిల 5 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఇశ్నాపూర్ గురుకుల పాఠశాలలో చదివింది. ఇంటర్ సిద్దిపేట టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ లో పూర్తిచేసి మెడిసిన్ కు ప్రిపేర్ అయింది. నివేజీత జహీరాబాద్ లోని టీఎస్ ఆర్ జె సి లో ఇంటర్ వరకు చదివి మెడిసిన్ కు ప్రిపేర్ అయింది. ఇద్దరు ఈసారి మెడిసిన్ లో ఫ్రీ సీట్లు సాధించారు. అఖిల నల్గొండ జిల్లా నకిరేకల్ లోని బిడిఎస్ కామినేని లో ఎంబిబిఎస్ సీట్ సాధించగా నివేజిత సంగారెడ్డి జిల్లా పటాన్చెరులోని టి ఆర్ ఆర్ లో మెడికల్ సీటు సాధించుకుంది.

## హరీష్ రావు ఆర్థిక సహాయం

పేదరికంలో పుట్టి పట్టుదలతో అక్క చెల్లెలు ఇద్దరు మెడిసిన్ సీట్లు సాధించడం సంతోషంగా ఉందని హరీష్ రావు పేర్కొన్నారు. అక్క చెల్లెలు ఇద్దరు తమ కుటుంబంతో హరీష్ రావు ను కలిసి తమ పరిస్థితులను వివరించారు. వెంటనే స్పందించిన హరీష్ రావు మెడిసిన్ చదువుకు తన వంతు సహకారం అందిస్తానని అప్పటికప్పుడు ఒక్కొక్కరికి రూ 50 వేల చొప్పున ఇద్దరికీ కలిపి లక్ష రూపాయలు అందించారు. మరింత పట్టుదల తో మెడిసిన్ లో మరింత ప్రతిభను సాధించి పేదల కోసం నిస్వార్థంగా పనిచేసి మంచి గుర్తింపు పొందాలని హరీష్ రావు అఖిల, నివేజితరులకు సూచించారు.

# హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి పొన్నం ప్రభాకర్**







హుస్నాబాద్, రిపోర్టర్ :అక్టోబర్ 18,మనం న్యూస్: సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని గౌరమ్మను ప్రార్థించాలని మహిళలను కోరిన మంత్రి హుస్నాబాద్ హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మహిళలు, ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

బతుకమ్మ పండుగ సందర్భంగా గౌరమ్మను పూజిస్తూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకోవాలని కోరారు.ఎన్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే ఆందోళన ఉందని, మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ వ్యవసాయానికి అవసరమైన సమృద్ధి వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సంతోషంగా జీవించాలని గౌరమ్మను ప్రార్థించాలని సూచించారు. బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ తమ కుటుంబ సభ్యుల శ్రేయస్సును కోరుకునే మహిళలు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాగుండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కూడా ప్రార్థించాలని అన్నారు. రంగురంగుల పూలతో ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మహిళలు, ఆడపడుచులు అందరూ కలిసి ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు, మహిళలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

---



## సిద్దిపేట పట్టణంలోని 14వ వార్డులో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**దేశెట్టి నరేష్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు**

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడమే లక్ష్యం**

మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 18: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సిద్దిపేట పట్టణంలోని 14వ వార్డులో దేశెట్టి నరేష్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించనున్నారు.

ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డల ఆనందంలో భాగస్వాములవుతూ, తన వంతు సహకారం అందిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, మన పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలను అందరూ కలిసి ఐకమత్యంతో జరుపుకోవడం ద్వారా మన సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు అందించవచ్చని తెలిపారు. ఈ బతుకమ్మ సంబరాల్లో మహిళలు, యువతులు, వార్డు ప్రజలు పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## సంగారెడ్డిలో జగ్గారెడ్డి, నిర్మల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఆరు వేదికలపై ఆటపాటలు.**
**విద్యుద్దీపాలతో కాంతులీనిన కింది బజార్ చెరువు కట్ట**
**అలరించిన కళాకారుల ఆటపాటలు,**
**ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిన ఫోక్ సింగర్ కనకవ్వ పాటలు.**
**బతుకమ్మ ఆడి సందడి చేసిన జయా రెడ్డి , నిర్మలా జగ్గారెడ్డి, కుటుంబ సభ్యులు.**
**ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిన ఎనిమిది టన్నుల పూలతో 32 అడుగుల మహా బతుకమ్మ.**



సంగారెడ్డి అక్టోబర్ 18 మనం న్యూస్ ప్రతినిధి : రంగురంగుల పూల సోయగాలు.. బతుకమ్మ పాటలు.. మహిళల ఆటపాటల కోలాహలం నడుమ సంగారెడ్డి పట్టణంలోని కింది బజార్ పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూలతో పేర్చిన బతుకమ్మలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుద్దీపాల అలంకరణలతో చెరువు కట్ట పండుగ శోభను సంతరించుకుంది.

ఎనిమిది టన్నుల పూలతో రూపొందించిన 32 అడుగుల మహా బతుకమ్మ వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. 16 టన్నుల ఉక్కుతో నిర్మాణాన్ని సిద్ధం చేసి, వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. భారీ బతుకమ్మను చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు చెరువు కట్ట పొడవునా ఆరు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేశారు. ఆయా వేదికల వద్ద కళాకారుల ఆటపాటలు, జానపద గీతాలు అలరించాయి. ప్రత్యేక ట్రస్ లైటింగ్తో వేదికలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. భారీ తెరలు, ఫ్లడ్లైట్లు, విద్యుద్దీపాల వెలుగులతో చెరువు కట్ట పరిసరాలు కాంతులీనాయి. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని గత పది రోజులుగా పట్టణంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాల అలంకరణలు పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

సాయంత్రం ఐదు గంటల నుంచే చెరువు కట్ట వద్దకు చేరుకున్న జగ్గారెడ్డి వేడుకల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. అనంతరం సంబరాల్లో పాల్గొని మహిళల్లో ఉత్సాహాన్ని నింపారు. నిర్మల జగ్గారెడ్డి తన కుమార్తె జయారెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలకు హాజరయ్యారు. మహిళలతో కలిసి నిర్మల జగ్గారెడ్డి, జయారెడ్డి బతుకమ్మ ఆడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించిన ఈ వేడుకల్లో పూల బతుకమ్మలు, మహిళల ఆటపాటలు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, కూన సంతోష్,కిరణ్గౌడ్, మహేష్ ముదిరాజ్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నంగునూరు మండల కేంద్రంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నంగునూరు అక్టోబర్ 18 మనం న్యూస్ :- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళలు, యువతులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పారు.



గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళల బతుకమ్మ పాటలు, కోలాటాలు, సందడితో వేడుకలు ఎంతో వైభవంగా సాగాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

ఈ వేడుకల్లో గ్రామ మహిళలు, యువతులు, గ్రామస్తులు పాల్గొని సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

# తోర్నాల్ గ్రామ పంచాయతీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఆడిపాడిన మహిళలు – పాల్గొన్న సర్పంచ్ సంగమేశ్వర్ పటేల్**



మనూర్, అక్టోబర్ 18(మనం న్యూస్): నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం తోర్నాల్ గ్రామ పంచాయతీలో తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు.

గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ పటేల్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో గ్రామానికి చెందిన మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పూలతో పేర్చిన బతుకమ్మలు:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు ఉదయం నుంచే రంగురంగుల పూలను సేకరించి తంగేడు, గుమ్మడి, బంతి, చామంతి పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో వలయంగా ఏర్పడి బతుకమ్మ పాటలు పాడుతూ ఆడి పాడారు.

**సంస్కృతికి ప్రతీక బతుకమ్మ:**

ఈ సందర్భంగా సర్పంచ్ సంగమేశ్వర్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ నిదర్శనమని అన్నారు. ఆడబిడ్డల ఐక్యత, ఆప్యాయత, అనురాగాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని, తెలంగాణ వచ్చిన తర్వాత బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. గ్రామంలోని ప్రతి పండుగను అందరూ కలిసి ఐక్యతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

మహిళలు సంతోషంగా ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని బతుకమ్మను ప్రార్థించారు. అనంతరం మహిళలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, మహిళా సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

## ఘనంగా జరుపుకున్న చండీ హోమం





జహీరాబాద్ అక్టోబరు 18 మనం న్యూస్:జహీరాబాద్ పట్టణంలోని రాచన్నపేట - సుభాష్ గంజ్లో( పెద్ద ఎక్కేల్లి) హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారంనాడు అమ్మవారు శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ఈ సందర్భంగా అమ్మవారి మండపం వద్ద భక్తిశ్రద్ధలతో వైభోవపేతంగా, ఘనంగా చండీ హోమం నిర్వహించడం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, జహీరాబాద్ పట్టణం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు.జై మాతా దీ! జై శాకంబరీ దేవి అని భక్తులు జపించారు.



## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా గొల్లపల్లి వీరాచారి



అక్కన్నపేట అక్టోబర్ 18(మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా గొల్లపల్లి వీరాచారి నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వ లక్ష్మీ నరసయ్య అందజేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి వీరాచారి హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. నా నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన పల్లి ప్రవీణ్ రావు, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, మరియు అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా అన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



వర్గల్ అక్టోబర్18(మనం న్యూస్): తెలంగాణ ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల పండుగ సాంస్కృతికి ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. వర్గల్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాను తీరొక్కపూలతో అందంగా అలంకరించి ప్రధాన కూడళ్ళులో అధిష్టింపజేసి బతుకమ్మ సంబరాలను ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం బతుకమ్మలను గ్రామ చెరువులలో నిమర్జనాలు చేసి గౌరమ్మలను కొలుచుకొని పసుపు కుంకుమలను సమర్పించుకున్నారు.

# మున్నూరు కాపు భవన్‌లో బతుకమ్మ సందడి



పటాన్‌చెరు అక్టోబర్ 18 (మనం ప్రతినిధి): మున్నూరు కాపు సంఘ భవనం లో సద్దుల బతుకమ్మ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ ఆటపాటల తో సందడి చేశారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోటకు చేర్చి పాటలు పాడారు. మహిళలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పటాన్చెరు మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నాయికోటి భోజయ్య తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక గా నిలిచే బతుకమ్మ వేడుకను మున్నూరు కాపు సంఘంలో ఘనంగా నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.





